P8 - 39

మహారాజశ్రీ గుంటూరు జిల్లా కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ వారి దివ్యసముఖమునకు,

చిలకలూరిపేట వాస్తవ్యులైన మల్లెల సత్యనారాయణ వ్రాసుకొన్న విన్నపము -

విషయము ః చిలకలూరిపేట పశువుల సంతకు సంబంధించిన పురపాలక సంఘం వారికి చెల్లించవలసిన లైసెన్స్ బకాయి గురించి వివరణ.

- x -

ఘనమైన అయ్యా !

చిలకలూరిపేట పురపాలక సంఘ పరిధిలో 1వ వార్డు డోరు నెం. 1-845 సర్వే నెం. 122ఎ, 130ఎ నందు గల పశువుల సంత నిర్వహించుకొనుటకు పురపాలక సంఘం వారు (ప్రైవేట్ మార్కెట్) క్రింద ది. 05.06.1988 సం॥ములో ఒక సంవత్సరమునకు పశువుల సంత ఆదాయము రూ. 30,000/- (అక్షరాల ముప్పది వేలు) గా నిర్ణయించి దానిలో 15% అనగా రూ. 4,500/-లు కట్టించుకొని మా అన్నగారైన లేటు. శ్రీ మల్లెల సాంబశివరావు గారికి ది. 05.06.1988 నుండి ది. 05.06.1989 వరకు ఒక సంవత్సరమునకు లైసెన్స్ మంజూరు చేసియున్నారు. మున్సిపల్ చట్టములో 1965 సక్షన్ 279 ప్రకారము మున్సిపల్ లైసెన్స్ యిచ్చియున్నారు. కాని మార్కెట్ చట్టము 1966 ప్రకారము మార్కెట్ కమిటీ పరిధిలో వున్నందున మల్లెల సాంబశివరావు మున్సిపాలిటీ లైసెన్స్ ఫీజు చెల్లించనవసరము లేదని అడ్వకేట్ ద్వారా నోటీసు పంపించియున్నారు. అప్పటి నుండి ది. 05.06.1989 నుండి యీ రోజువరకు మున్సిపాలిటీ వారు మాకు ఎటువంటి లీగల్ నోటీసులు గాని, డిమాండ్ నోటీసులు గాని యిచ్చియుండలేదు.

ఈ మధ్య కాలములో ది. 13.08.2010న ఆర్.ఓ.సి.నెం. 2916-2010-హెచ్. 6ను శ్రీయుత జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ గారి ఉత్తర్వుల ప్రకారము మరియు ది. 16.08.2010న గల ఆర్.ఓ.సి.నెం. 2145/2010-ఎ1 నందు గల ఉత్తర్వుల ప్రకారము మున్సిపల్ కమీషనర్ గారు రూ. 20,58,210/-లు మరియు అపరాధ రుసుము రెండు రెట్లు చెల్లించవలసినదిగా మరియు పశువుల సంతను మూయవలసినదిగా ఆదేశాలు జారీచేసియున్నారు.

కాని 1988-1989 సం॥మునకు మున్సిపల్ కమీషనర్ గారు కౌన్సిల్ తీర్మానము ప్రకారము ఒక్కొక్క పశువుకు రూ. 5/-లు చొప్పున వసూలు చేసుకొని, దానిలో అనగా వచ్చిన స్థూలాదాయములో 15% చెల్లించవలసినదిగా ఆదేశించియున్నారు. కాని యీ రోజున కమీషనర్ గారి నోటీసులో ఒక్కొక్క పశువుకు రూ. 15/-లు చొప్పున రెండు రెట్లు అపరాధ రుసుము లెక్కకట్టియున్నందున తమరు పరిశీలించి, అపరాధ రుసుము రెండు రెట్లు లేకుండా మరియు చిలకలూరిపేట మార్కెట్ కమిటీ వారు నాకు యిచ్చినటువంటి లైసెన్స్ ప్రకారము చిలకలూరిపేట మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు డోరు నెం. 1-845, సర్వే నెం. 122ఎ, 130ఎ నందు పశువుల సంతను నడుపుకొనుటకు అనుమతించిన పక్షములో నేను తమరు 22 సం॥ములకు అనగా ది. 05.06.1989 నుంది ది. 05.06.2011 వరకు విధించిన రూ. 20,58,210/-లు చెల్లించగలవాడను. ప్రతి సంవత్సరము నేను ప్రభుత్వము వారికి కట్టవలసిన మార్కెట్ సెస్‌ను కూడా కట్టి పశువుల సంతను నడుపుకొనగలవాడను.

నేను ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వేసినటువంటి రిట్ పిటీషన్‌ను కూడా విత్‌డ్రా చేసుకొనగలవాడను.

ఇట్లు
తమ విధేయుడు
Satyanara
(మల్లెల సత్యనారాయణ)

స్థలము ః
తేది. ః

To,
The District Collector and Dist Magistrate.
Guntur District.

Representation of Shri. Malale Satyanarayana.

Subject: : - Licence Fees Dues payable to Chilkaluripeta Municipality belonging to Animal Fare.

Respected Sir,

The Chilkaluripeta Municipality has granted License to My brother Late. Malale Sambasiva Rao for running the Animal Fare (Private Market)in door No.1-845, Suvey No.122/A & 130/A of 1st Ward of Chilakaluripeta Municipaliy with respect to the period commencing from 5-6-1988 to 5-6-1989 i.e, for a period of one year by collecting Rs.4500/- i.e, 15% of the Annual Income that is Rs. 30,000/- per one year. The license is granted as per Section 279 of the Municipality Act, 1965. But Late Malale Sambasiva Rao has sent notice through his advocate stating that he need not pay the licence fees as per Market Committee Act ,1966. Since then that is from 5-6-1989 the Municipality has not issued either legal notice or demand notice till today.

During this period the Municipal Commissioner by his proccedings in R.O.C No.2145/2010-A1 as per the proceedings of the Dist Collector and Dist Magistrate issued in R.O.C No. 2916/2010/H6 directed me to pay Rs.20,58,2010 with two times penalty and also directed to close down the Animal Fare. But as per the Municipal Council Resolution the Municipal Commissioner directed to pay 15% of the Annual Income on the basis that he was collecting Rs. 5 per Animal for the year 1988-1989. But today the Municipal Commissioner has calculated on the basis that he was collecting Rs.15 per Animal and directed to pay two times penalty.Therefore I will pay Rs. 20,58,2010/-with respect to the period commencing from 5-6-1989 to 5-6-2011, if the two times penalty is waived and if I am permitted to run the Animal Fare as per the License issued by the Market Committee, Chilkaluripeta in Door No.1-845 of Survey No.122/A and 130/A of Chilkauripeta Municipality. I will run the Animal Fare by paying the Market Cess payable to the Government every year.

I will withdraw the Writ Petition filed by me in the Andhra Pradesh, High Court.

Yours Sincerely

(Malela Satya Narayana)